భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

దరఖాస్తు అందజేస్తున్న ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షురాలు మాధవీశ్రీశైలంగౌడ్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 10: భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని దంతూరు, గోస్కొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గోస్కొండ గ్రామంలో నాయబ్ తహసీల్దార్ నాగేశ్వరరావు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్‌రెడి, ఏఆర్ఐ సత్యనారాయణరెడ్డి, మండల ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గోరుగంటి రవీందర్, మాకోల శ్రీనివాస్, సిద్ధగోని లింగస్వామి పాల్గొన్నారు.

వైన్స్‌పై ఎమ్మెల్యే సామేల్ అనుచరుల దాడి!

మోత్కూరు, జూన్ 10: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మరోసారి వివాదంలో చిక్కుకున్నాడు. మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన వైన్స్ వ్యాపారులపై ఆయన చేసిన వాఖ్యలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇదే అదనుగా తీసుకొన్ని కొంతమంది తాము ఎమ్మెల్యే సామేల్ అనుచరులమంటూ పట్టణంలోని పోతాయిగడ్డలో వైన్స్‌పై మంగళవారం దాడికి దిగారు. వైన్స్‌లో పని చేస్తున్న సిబ్బందిపై 'మీ ఓనర్ ఎవ్వడూ.. ఎక్కడున్నాడంటూ' ఖబడ్దార్ అంటూ హెచ్చరికలు చేశారు. అనంతరం వైన్స్‌లో ఉన్న సిబ్బంది బయటికి నెట్టి తాళాలు వేశారు. ఈ ఘటనపై వైన్స్ నిర్వాహకులు ఎక్సైజ్, సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ విచారణ చేపట్టారు.

జనగామ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రాజాపేట, జూన్ 10: జనగామ ఎమెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం స్థానిక ఎమెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ చదివే పేద విద్యార్థులకు రాయితీపై తమ కళాశాలల్లో విద్యను అందించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, బెడిద వీరేశం, గజ్జల రాజు ఉన్నారు.

'వేర్‌హౌస్ గోడౌన్' ను పరిశీలించిన అధికారులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 10: కలెక్టరేట్‌లో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం, వేర్ హౌస్‌ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వేర్ హౌస్ సీల్ తెరిచారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జలకుమారి, డీటీ సురేష్‌బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారూ.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

రాజాపేట, జూన్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు బండా శ్రీలతకు భర్త రాములు, ఇద్దరు కుమారులున్నారు. భర్త, చిన్న కుమారుడు వినికిడి లోపంతో ఇబ్బంది పడుతుండగా.. పెద్ద కుమారుడు 7వ తరగతి చదువుతున్నాడు. అయితే దివ్యాంగురాలు గ్రామంలోనే కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. రోజురోజుకూ ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుతున్నందున ఇందిరమ్మ ఇంటి కోసం గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్నది. ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాక పోవడంతో సొంతింటి కల నెరవేరదని తీవ్ర ఆందోళన గురైంది. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మళ్లీ దరఖాస్తు చేసుకుని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నది.

'ప్రజా పాలనతో ఎమ్మెల్యే అక్రమ వసూళ్లు'

మోత్కూరు, జూన్ 10: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రజా పాలన పేరుతో అవినీతి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే సామేల్ గత ఎన్నికల్లో అందరిని నమ్మించి పదవి రాగానే సొంత పార్టీ నాయకులనే ఏజెంట్లుగా మార్చుకున్నారన్నారు. ఏజెంట్లతో అవినీతి, అక్రమ వసూళ్ల దందాలు చేయడం సిగ్గు చేటన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు(ఎం), జూన్10: మండల కేంద్రానికి చెందిన వేముల శ్రీనివాస్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5వేలను మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత, నాయకులు అజీముద్దీన్, అబ్బసాయిలు, పర్శరాములు, హైమద్, విశాల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వంట ఏజెన్సీలకు పరిసరాల పరిశుభ్రతపై శిక్షణ

మాట్లాడుతున్న ఎంఈవో మహదేవరెడ్డి

ఆత్మకూరు(ఎం), జూన్10: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంఈవో మహదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో వంట ఏజెన్సీలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దామోదర్, రిసోర్స్‌పర్సన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇంటర్ మీడియట్ మెమో పోయినది

దొంతగాని రవిగౌడ్, S/o. వెంకన్న, చిలుకూరు (గ్రా), (మం), సూర్యాపేట (జిల్లా), నా యొక్క ఇంటర్ మీడియట్ (TOSS) మెమో చిలుకూరు తహశీల్దార్ ఆఫీస్ దగ్గరలో పోయినది. మెమో నెం.14063, HT No.-1830353006, దొరికినవారు సంప్రదించగలరు. 9705623006.
NLG

పట్టాదారు పాస్‌బుక్ పోయినది

పొంగుబల యల్లమ్మ, W/o. అంజయ్య, R/o.H.No. 5-93, కాచారం గ్రామం, గుర్రంపోడు (మం), నల్లగొండ (జి), నా యొక్క పట్టాదారు పాస్ బుక్ నెం.T28100230134 కాచారం నుండి గుర్రంపోడుకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥7569169048.
NLG

లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

నేను గంగాపురం జంగయ్య, S/o. దేవయ్య, గ్రా॥ సంగెం, మం॥వలిగొండ (నల్లగొండ) యాదాద్రి భువనగిరి జిల్లా, నాకు చౌటుప్పల్‌లో సర్వే నెం.313లో ప్లాట్ నెం.8లో 214 గజాల ప్లాటు ఉంది. నేను చౌటుప్పల్ నుండి సంగెం వెళ్లేదారిలో డాక్యుమెంట్ నెం.2343/2000 మరియు 492/1999 నెంబర్ గల రెండు లింకు డాక్యుమెంట్స్ పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. సెల్:9705480217.

CHANGE OF NAME

Mohammad Ayesha Begum, W/o. Mohammad Kutubuddin, my age is 36 years, housewife, R/o. H.No.6-152/3, Village: Bibinagar, Mandal Bibinagar, District: Yadadri Bhuvanagiri, you may notice that my Aadhaar card shows AYESHA BEGUM, but now it has been changed to MOHAMMAD AYESHA BEGUM.

CHANGE OF NAME

Mohammad Kutubuddin, S/o. Khaja Hasnuddin, age 37 years, driver, R/o.H.No. 6-152/3, Village: Bibinagar, Mandal: Bibinagar, District Yadadri Bhuvanagiri, Please note that my Aadhaar card shows KUTUBUDDIN, now it has been changed to MOHAMMAD KUTUBUDDIN.

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


ఆత్మకూరు(ఎం)లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం), జూన్10: అర్హులందరికీ విడతలవారీగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండలానికి మంజూరైన 350 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 140 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, మండల ప్రత్యేకాధికారి రాజారాం, డిప్యూటీ తహసీల్దార్ సఫియుద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్‌రావు, మాజీ ఎంపీపీ మంగమ్మ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నరేందర్‌గుప్తా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

మోటకొండూర్, జూన్ 10: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, తహసీల్దార్ నాగదివ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ

ఆలేరు టౌన్, జూన్ 10: పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారుడూ పట్టాలో ఇచ్చిన నిబంధనల మేరకు రూ.5లక్షల్లో నిర్మించుకోవాలని, డబ్బులు తక్కువ అయితే మా నాయకులు ఇస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆంజనేయులు, ప్రత్యేకాధికారి గోపాల్, ఎంపీడీవో, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12న పోచంపల్లికి గవర్నర్

భువనగిరి కలెక్టరేట్, జూన్ 10: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఈ నెల 12న పోచంపల్లిని సందర్శించనున్నారని, సంబంధిత శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల అధికారులతో గవర్నర్ పోచంపల్లి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ మీటింగ్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అధికారులు పాల్గొన్నారు.

'మత్తు' వీడాలని వినూత్న ప్రచారం

యాదగిరిగుట్ట, జూన్10: సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ 'మత్తు వీడండి.. ప్రాణాలు కాపాడుకోండి' అని అవగాహన కల్పించాడు. ఈ మేరకు ఆయన యాదగిరిగుట్ట పట్టణంలో మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలు వివరించారు.

ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకోం

రిలే నిరాహార దీక్షలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకుల హెచ్చరిక

యాదగిరిగుట్ట:మల్లాపురంలో రిలే నిరాహార దీక్షలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

యాదగిరిగుట్ట, జూన్11: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లాపురం గ్రామానికి మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలను వేరే ప్రాంతానికి తరలించి గ్రామానికి అన్యాయం చేస్తే ఊరుకోమని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఒగ్గు మల్లేశ్, యువజన విభాగం మండల నాయకులు కర్రె చంద్రశేఖర్ హెచ్చరించారు. మల్లాపురంలోనే వైద్య కళాశాలను నిర్మించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో పనులు ప్రారంభమయ్యే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు దుద్దురు సిద్దులు, పుచ్చల నర్సింహులు, బరిగె రాజు, ఓరుగంటి శ్రీధర్, కర్రె మధు, ఇండ్ల ప్రసాద్, దేవరుప్పల నరేందర్, విద్యార్థి విభాగం మండల నాయకుడు మోటె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, జూన్ 10: ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ మున్సిపల్, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఒకే మండలంలో పనిచేస్తున్న ఏపీవోలను వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న ఏపీవో పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా రేణుకాఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

అమ్మవారికి పూజలు చేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 10: మండలంలోని ఇందిరాల గ్రామం మోర్రివానికుంటతండాలో రేణుకాఎల్లమ్మ కల్యాణం మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు స్థానిక నాయకులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ధరావత్ వెంకటేష్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కందడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, నాయకులు నోముల మాధవరెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, ధర్మకర్తల మండలి ఇస్లావత్ రాజునాయక్, బరమావత్ శ్రీకాంత్‌నాయక్, గుగులోత్ మహిపాల్‌నాయక్, కేశావత్ వీరయ్యనాయక్, ధరావత్ ప్రవీణ్‌నాయక్, ధరావత్ పరమేష్‌నాయక్, గుగులోత్ దేవానాయక్, ధరావత్ రవినాయక్, ధరావత్ వెంకటేష్‌నాయక్, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా తుంగ బాలు జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న తుంగ బాలు

శుభాకాంక్షలు చెబుతున్న ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జూన్10: బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగబాలు జన్మదిన వేడుకను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద కేక్ కట్ చేశారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పార్టీ పట్టణాధ్యక్షుడు పాపట్ల నరహరి పాల్గొని ఆయనను శాలువాతో సన్మానించారు. అలాగే ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారెడ్డి కొండల్‌రెడ్డి, గుణగంటి బాబురావు, యువజన విభాగం నాయకులు జడల యశీల్‌గౌడ్, పల్లె సంతోశ్‌గౌడ్, నాయకులు పేరబోయిన సత్యనారాయణ, కొన్యాల నర్సింహ్మారెడ్డి, ముక్కెర్ల సతీశ్, కల్వకొలను సతీశ్‌భట్, ర్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పరిశీలిస్తున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్

మోత్కూరు, జూన్ 10: మున్సిపల్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య సిబ్బంది చేస్తున్న పనులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్ పరిశీలించారు. పట్టణంలోని పోతాయిగడ్డలో మురుగు కాల్వల స్టోమ్ వాటర్ డ్రెయిన్ పనులతో పాటు బస్టాండ్ సమీపంలో చేసిన పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ శ్రవణ్ కుమార్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్క నాటుతున్న పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి

భువనగిరి అర్బన్, జూన్ 10: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భువనగిరి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీ రమణ, పీఏసీఎస్ సీఈవో చారి పాల్గొన్నారు.

గుండాలలో బీజేపీ జెండావిష్కరణ

గుండాల, జూన్ 10: 11ఏండ్ల బీజేపీ పాలన దేశానికి సుపరిపాలన అందించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి విజయ్‌భాస్కర్‌రెడ్డి, గజ్జ సోమనర్సయ్య, రమేష్, బాలయ్య, చంద్రశేఖర్, సురేష్, నాగిరెడ్డి, శ్రీకాంత్, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీకి పంపించాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్

గుండాల, జూన్ 10: చిన్నారులను అంగన్‌వాడీకి పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో అమ్మమాట అంగన్‌వాడీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.

గందరగోళం సృష్టిస్తున్న సీఎం

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య

యాదగిరిగుట్ట, జూన్10: గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణలో బీజేపీ స్కూల్‌లో చదివిన తాను టీడీపీ కళాశాలలో చదువు పూర్తి చేసుకుని కాంగ్రెస్‌లో ఉద్యోగం చేస్తున్నానంటూ సీఎం రేవంత్‌రెడ్డి గందరగోళ పరిస్థితి సృష్టించాడని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్. వీరయ్య విమర్శించాడు. మంగళవారం పట్టణంలోని సీపీఎం జిల్లా శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెకులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

భువనగిరికలెక్టరేట్, జూన్ 10: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని మండల ఆదర్శ రైతుల అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంబం అనీల్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును మంగళవారం బడుగు యాదగిరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కడమంచి సాయిలు, అందె రాములు, రచ్చ సత్తయ్య, బడుగు శ్రీశైలం, బొద్దుల సిద్ధేశ్వర్, కళ్లెం రాములు, చేగురి ఈశ్వరయ్య, పోలెపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'మహా ధర్నా'ను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 10: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈనెల 14న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు పగడాల శివ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులతో పాటు గిరిజనులను విచక్షణారహితంగా చంపేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, బోదాసు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలని వినతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 10: భువనగిరి పురపాలక సంఘంలో పనిచేస్తున్న వివిధ కార్మికులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే నిరుపేదల సంక్షేమం

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, జూన్10: నిరుపేదల సంక్షేమం ప్రజా పాలనతోనే సాధ్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ దశరథ, ఏఎంసీ చైర్మన్ భీమా నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, మత్స